## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA






హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్  శనివారం 10 మే 2025  పేజీలు : 5  వెల : 2.00


# దాడులకు తెగిస్తే...

## భారత్ చేసే దాడుల్ని అడ్డుకోలేదు




పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిదాడిగా పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్లో ఉగ్రవాద స్థావరాలపై భారత్ ‘ఆపరేషన్ సిందూర్’ పేరుతో ఖచ్చితమైన వైమానిక దాడులు నిర్వహించిన ఒక రోజు తర్వాత, పాకిస్తాన్ జమ్మూ ప్రాంతంపై దాడులు చేసింది. జమ్మూలోని అనేక ప్రాంతాలపై పాకిస్తాన్ ఫిరంగి కాల్పులు, డ్రోన్ దాడులు, క్షిపణి ప్రయోగాలకు పాల్పడింది. ఈ దాడుల్లో జమ్మూ ఎయిర్స్ట్రిప్ సహా పలు కీలక ప్రాంతాలు లక్ష్యంగా మారాయి. భద్రతా సంస్థల నివేదికల ప్రకారం, పాకిస్తాన్ నుండి ప్రయోగించిన 8 క్షిపణులను భారత వైమానిక రక్షణ వ్యవస్థలోని అత్యాధునిక %వా%-400 వ్యవస్థ గాల్లోనే అడ్డుకోవడంలో విజయవంతమైంది. ఎలాంటి ప్రాణ నష్టం లేదా ఆస్తి నష్టం జరగలేదని అధికారులు వెల్లడించారు. దీంటో పాటుగా పాక్ ఫైటర్ జెట్ను భారత్ ద్వంసం చేసినట్లు తెలుస్తోంది. భారత్ పాకిస్థాన్ లోని 9 నగరాలపై దాడులు చేస్తోంది. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ కూడా భారత్ దాడులు చెయ్యడంతో ప్రధాని షెహబాజ్ షరీఫ్ ని సురక్షిత ప్రాంతానికి పాకిస్థాన్ సైన్యం తరలించింది. పాకిస్థాన్ ప్రయోగించిన 8 మిస్సైళ్లను భారత సైన్యం విజయవంతంగా కూల్చివేసింది. అలాగే పాక్ ప్రయోగించిన అన్ని డ్రోన్లనూ భారత్ కూల్చివేసింది. మరోవైపు సరిహద్దు జిల్లాల్లో బ్లాక్ అవుట్ అమల్లో ఉంది. అక్కడ కరెంటు సరఫరాని నిలిపివేసిన భారత్ ప్రజలను ఇళ్ల నుంచి బయటకు రావొద్దని సైరన్లతో చెప్పింది.లాహోర్, సియాల్కోట్లో భారత్ దాడులు – లాహోర్ లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను భారత్ నాశనం చేసింది. అందువల్ల భారత్ లోని పంజాబ్కి సరిహద్దులోనే ఉన్న లాహోర్ పై భారత్ చేసే దాడుల్ని పాకిస్థాన్ అడ్డుకోలేదు. ఎలా అడ్డుకోవాలో తెలియని పరిస్థితి ఉంటుంది. ఇలా భారత్ తెలివిగా అక్కడి ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను నాశనం చేసి, పాకిస్థాన్కి షాక్ ఇచ్చింది. మరోవైపు ఇస్లామాబాద్ లో ఏకంగా ప్రధాని ఇంటికి దగ్గర్లోనే భారత్ కాల్పులు జరపడంతో ప్రధాని షెహబాజ్ షరీఫ్ ని పాక్ సైన్యం సురక్షిత ప్రాంతానికి తీసుకెళ్లింది. ఎలాంటి దాడులనైనా భారత్ ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉందని మరో సారి స్పష్టం అయ్యింది . ఇకనైనా పాక్ బుద్ధి తెచ్చుకుంటే బాగుంటుంది.

### భారత సరిహద్దుల్లో పాక్ ఉల్లంఘనలకు పాల్పడుతోంది

## పాక్ దాడులను డ్రోన్లతో తిప్పికొట్టాం




ఆపరేషన్ సింధూర్ కు సంబంధించి భారత ప్రభుత్వం ఢిల్లీలో అప్డేట్స్ ఇచ్చింది. విదేశాంగ శాఖ నేతృత్వంలో నిర్వహించిన ఈ ప్రెస్ మీట్లో ఎయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, ఇండియన్ ఆర్మీకి చెందిన కల్నల్ సోఫియా ఖురేషి, విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పాల్గొని వివరాలు వెల్లడించారు.కల్నల్ సోఫియా ఖురేషి అందించిన వివరాల ప్రకారం..” భారత సరిహద్దుల్లో పాక్ ఉల్లంఘనలకు పాల్పడుతోంది. పాక్ దాడులను డ్రోన్లతో తిప్పికొట్టాం. పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో పాక్ దాడులకు పాల్పడింది. లేహ్ నుంచి సర్క్రీక్ వరకు 36 చోట్ల దాడులు చేసింది. కైనటిక్, నాన్ కైనటిక్ సాధనాలతో భారత్ పాక్ దాడుల్ని తిప్పికొట్టింది. పాక్ డ్రోన్లన్నీ టర్కీకి చెందినవి గుర్తించాం. బఠిండా సైనిక స్థావరంపై దాడికి యత్నించారు. అయితే, పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టాంమని” కల్నల్ సోఫియా ఖురేషి వెల్లడించారు.”భారత మిలిటరీ బేస్లు టార్గెట్గా పాక్ దాడులు జరిగాయని సోఫియా ఖురేషి తెలిపారు. ఉత్తర ప్రాంతంలోని 26 ప్రదేశాలు టార్గెట్గా పాక్ దాడులు చేసిందని, పాక్ డ్రోన్లను భారత బలగాలు కూల్చివేశాయని వెల్లడించారు.ఇక, ఎయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ చెప్పిన వివరాల ప్రకారం “భారత్ దాడిలో పాక్కు తీవ్ర నష్టం కలిగింది. పౌర విమానాలను కవచంగా చేసుకుని పాక్ దాడి చేసింది. కరాచీ–లాహోర్ మధ్య విమానాలు తిరుగుతున్నాయి. మన వాయుసేన ఎంతో సంయమనం పాటిస్తోంది. ఎయిర్ స్పేస్ మూసివేసినట్లు పాక్ తప్పుడు ప్రచారం చేస్తోంది.” అని వ్యోమికా సింగ్ తెలిపారు.ఇక, విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఇచ్చిన వివరాల ప్రకారం.పూంఛ్లోని స్కూల్పై పాక్ దాడి చేసింది. దాడి సమయంలో స్కూల్ మూసివేసి ఉంది. మత సామరస్యాన్ని దెబ్బతీసేందుకు పాక్ కుట్ర చేస్తోంది. కర్తార్పూర్ కారిడార్ మూసివేశాం. పాక్ దాడులను సమర్థంగా ఎదుర్కొన్నాం. పాక్ చర్యలపై మరోసారి ఐ ఎం ఎఫ్ కు ఫిర్యాదు చేస్తాం. పాక్ ఎయిర్ స్పేస్ను మూసివేయలేదు. సింధు జలాల ఒప్పందం రద్దు చేశాం” అని విక్రమ్ మిస్రీ తెలిపారు.

## కానిస్టేబుల్ వడ్ల శ్రీ ధర్ పార్థీవ దేహం పై

### పుష్ప గుచ్చం పెట్టి నివాళులర్పించిన మంత్రి పొన్నం



శాంతి చర్చల ద్వారానే ఏ సమస్యకైనా పరిష్కారం లభిస్తుందని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.ములుగు జిల్లాలో మావోల మందుపాతర లో కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల కేంద్రానికి చెందిన వడ్ల శ్రీధర్ గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ మృతి చెందిన విషయం విధితమే. విధి నిర్వహణలో అమరుడైనందున ప్రభుత్వ లాంఛనాలతో శుక్రవారం జరిగిన అంత్యక్రియలకు ఆయన హాజరై కానిస్టేబుల్ వడ్ల శ్రీధర్ పార్థీవ దేహం పై పుష్ప గుచ్చం పెట్టి నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. హింసాయుత పద్ధతిలో ఏ సమస్యకు పరిష్కారం లభించదన్నారు. మావోయిస్టులు చర్చలకు సిద్ధమని ప్రకటించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున జానారెడ్డి నేతృత్వంలో చర్చల కమిటీని ఏర్పాటు చేసినట్టు తెలిపారు.మావోయిస్టులు కూడా కాల్పుల విరమణ ప్రకటన చేయడం ప్రజాస్వామ్యంలో ఒక మెట్టు దిగినట్టుగా భావించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో అహింసా మార్గంలో ఈ సమస్యకు పరిష్కారం చూడాలన్నారు. అంతర్గత భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్, శాంతి భద్రతల నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వాలు చేస్తున్న ఆపరేషన్ లో ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు. తీవ్రత తగ్గి సంధి మార్గానికి వస్తున్న తరుణంలో ముగ్గురు కానిస్టేబుళ్లు మృతి చెందడం బాధాకరమైన విషయం అన్నారు. ఏది ఏమైనా చర్చల ద్వారానే పరిష్కారం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మొహ్మద్ అలీ షబ్బీర్, ఎంపీ సురేష్ షెట్కర్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.


## హైదరాబాద్లో హై అలర్ట్

### భద్రత విషయంలో అప్రవత్తమైన పోలీసులు




తెలంగాణ హైదరాబాద్ వేదికగా మిస్ వరల్డ్ పోటీలు జరగనున్న నేపథ్యంలో విదేశాల నుంచి పోటీదారులు వస్తుండటం. మరోవైపు ఆపరేషన్ సిందూర్?తో ఉద్రిక్తత నెలకొనడంతో ముందస్తు చర్యల్లో భాగంగా హైదరాబాద్?లో హై అలర్ట్ ప్రకటించారు.పోలీస్ యంత్రాంగం సిటీలో ఎక్కడికక్కడ నిఘా పెంచింది. నగరంలో జనసామర్థ్య ప్రదేశాలైన ఎల్బీ నగర్, వనస్థలిపురంలో రాచకొండ డాగ్ స్కాడ్, క్లూస్ టీం ముమ్మర తనిఖీలు చేపట్టింది. చాలా కాలంగా ఒకే చోట పార్క్ చేసిన వెహికల్స్ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన బస్సుల్లో సోదాలు చేపట్టారు. అనుమానస్పదంగా కనిపిస్తే అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.శనివారం నుంచి హైదరాబాద్ వేదికగా మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం కానున్న నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులతో హైలెవల్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. మిస్ వరల్డ్ పోటీలకు భారీ సెక్యూరిటీ కల్పించాలని ఆదేశించారు. మిస్ వరల్డ్ పోటీదారులు విడిది చేసే కేంద్రాల్లో మూడంచెల భద్రత ఏర్పాటు చేయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భద్రత కట్టుదిట్టం చేయాలన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## అంతర్జాతీయ సెస్టోబాల్ పోటీలకు ఎంపికైన మల్యాల యువకుడు



**మల్యాల. మే 09 (మన వార్త ప్రతినిధి)**
మల్యాల మండల కేంద్రానికి చెందిన దొంతరవేణి అక్షయ్ కుమార్ శ్రీలంకలో జరిగే దక్షిణాసియా సెస్టోబాల్ ఛాంపియన్షిప్ కు ఎంపికయ్యారు. గత నెల కర్ణాటకలో జరిగిన సెస్టోబాల్ ఇంటర్నేషనల్ లెవెల్ టోర్నమెంట్ కం సెలక్షన్ లో గెలిచి అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు. దీంతో మే 15 నుండి 21 వరకు శ్రీలంకలో జరిగే రెండవ సౌత్ ఏషియన్ సెస్టోబాల్ ఛాంపియన్షిప్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా యువకుడ్ని పలువురు అభినందించడంతోపాటు, అంతర్జాతీయ పోటీలో రాణించి భారత ఖ్యాతిని నిలబెట్టాలని పలువురు ఆకాంక్షించారు.

## డైరీ ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు పంపిణీ..



**శంకరపట్నం:మే09(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన రెడ్డి స్వరూప-సదయ్య దంపతుల కుమార్తె సమత వివాహం శుక్రవారం రోజున జరగగా,కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి పథకం కింద పుస్తె మట్టెలు కరీంనగర్ డైరీ అసిస్టెంట్ మేనేజర్ మోహన్ రెడ్డి,డైరీ సూపర్వైజర్ రెడ్డవేన వెంకటేష్ మరియు సంస్థ అధ్యక్షులు కుర్రె వెంకటమల్లు డైరెక్టర్లు హాజరై అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఈ నెల 12 న జ్ఞాన బోధుడి విగ్రహ ప్రతిష్టాపన



**జహీరాబాద్, మే (మన వార్తా):** జహీరాబాద్ మండలం బూచనెల్లి గ్రామం సారనాథ్ బుద్ధవిహార్ లో ఈ నెల 12 న ప్రపంచ జ్ఞాన బోధకుడు మహాత్మా గౌతమ బుద్ధుడి విగ్రహ ప్రతిష్ఠాపన చేయనున్నట్లు బుద్ధ విహార్ నిర్మాణ కమిటి తెలిపింది. జహీరాబాద్ మండలం బూచనెల్లి గ్రామంలో గత కొంత కాలంగా బుద్ధవిహార్ నిర్మాణం పనులు జరుగుతున్నాయి. ఈ నెల 12 బుద్ధ పూర్ణిమ రోజు తథాగత గౌతమ బుద్ధుడి 3.5 అడుగుల విగ్రహాన్ని ప్రతిష్టించడానికి థాయ్ ల్యాండ్ నుండి తెప్పించారు. అట్టి విగ్రహ ప్రతిష్టాపనకు ముఖ్య అతిథులుగా జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్, తెలంగాణ సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్, విగ్రహ దాతలు కేకే రాజా లతాఫౌండేషన్ ఈవెంట్స్, ఆంజనేయ రెడ్డి విశ్రాంత డిజిపి, బి శ్యాం అసిస్టెంట్ కమిషనర్ వాణిజ్య పన్నుల శాఖ హైదరాబాద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ ఉజ్వల్ రెడ్డి, మాజీ ఎంపిటీసీ అశోక్ కుమార్, గ్రామ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి లు వస్తున్నట్లు బుద్ధ విహార్ బుచనెల్లి కమిటి, బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జహీరాబాద్ సభ్యులు ప్రకటించారు. ఇట్టి కార్యక్రమానికి శాంతి మానవ సమాజాన్ని కోరుకునే ప్రతి ఒక్కరూ హాజరు కావాలని వారు కోరారు.

## శ్రీ కొండకల్ శంకర్ గౌడ్ 56వ జయంతిలి



**శేరిలింగంపల్లి, మే 09 (వాన వార్త ప్రతినిధి)**
శేరిలింగంపల్లి మసీద్ బండ, తెలంగాణ సాధనకోసం ప్రాణాలర్పించిన మన రాజకీయ గురువు, తెలంగాణ యోధుడు కొండకల్ శంకర్ గౌడ్ 56వ జయంతి సందర్భంగా ఈ రోజు శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా స్మారక కార్యక్రమాలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శంకర్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి వందనాలు అర్పించారు. జీహెచ్ఎంసి కార్మికులకు పండ్లు పంపిణీ చేసి గౌరవించారు తెలంగాణ సాధనలో శంకర్ గౌడ్ త్యాగాలను స్మరించుకున్నారు. మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ శంకర్ గౌడ్ తెలంగాణ కోసం చేసిన త్యాగాలు మన తరాల వారికి ప్రేరణ శేరిలింగంపల్లి అభివృద్ధికి అతను చేసిన కృషిని మరువలేము. ఈ రోజు మన కర్తవ్యం అతని స్వప్నాలను నిజం చేయడమే. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కే ఎన్ రాములు, కొండగల్ శ్రీనివాస్ గౌడ్, గంగాధర్ గౌడ్, డాక్టర్ రవికుమార్, స్వామినాథ్, ప్రభాకర్ గౌడ్, గడ్డం శ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్, సురేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు సమస్య నుండి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు



**-కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్...**
**శేరిలింగంపల్లి, మే 09 (వాన వార్త ప్రతినిధి)**
డివిజన్ అభివృద్ధిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు పోతున్నామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. నల్లగండ్ల చెరువు నుండి బిహెచ్ఇఎల్ చౌరస్తా ఇండియన్ గ్యాస్ గోడౌన్ నాలా వరకు ఎస్ ఎన్ డి పి అండర్ హెచ్ సి టి లో భాగంగా రూ. 28 కోట్లు 45 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపడుతున్న ఓపెన్ డ్రైన్ ఆర్ సీసీ బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం పనులను సంబంధిత జిహెచ్ఎంసీ అధికారులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. నాలాల విస్తరణ పనులతో లోతట్టు ముంపు ప్రాంతాలకు శాశ్వత ఉపశమనం అని పేర్కొన్నారు. ఆర్ సిసి బాక్స్ డ్రైన్ పనులు నాణ్యతతో నిర్మించాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో జాప్యం జరగకుండా స్థానికవాసులకు ఇబ్బంది కలగకుండా రాబోయే వర్షాకాలంలోపు పరిసర ప్రాంతవాసులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు అసిస్టెంట్ సిటీ ప్లానర్ వెంకట్ రమణ, డిప్యూటీ సిటీ ప్లానర్ తులసిరామ్, ఎస్ఎన్డిపి జిహెచ్ఎంసీ డిఈ దీరజ్, ఎఈ యుగేందర్, టీపిఎస్ జీషన్ కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, సుభాష్, సాయి, రమేష్, శశి, పాములేటి యాదవ్, వంశీ, హరీష్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన



**-సీనియర్ అసిస్టెంట్ కు వినతి పత్రం అందజేత...**
**శంకరపట్నం:మే09(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనంజయ్ రెడ్డి ఇంటిపై ఏపీ పోలీసులు దాడి చేయడాన్ని నిరసిస్తూ..శంకరపట్నం తహసిల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం జర్నలిస్ట్ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు.ఏపీ పోలీసులు కుట్రపూరితంగా ఎడిటర్ ఇంటిపై పోలీసులు దాడి చేశారని ఆరోపించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో సాక్షిలో కథనాలు ప్రచురించడంతో అక్కడి ప్రభుత్వం పత్రిక స్వేచ్ఛను గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటున్న పత్రికలపై కక్షపూరిత చర్యలకు పాల్పడవద్దని హితువు పలికారు.సాక్షి ఎడిటర్ ఇంటిపై అక్రమంగా ఏపీ పోలీసులు దాడి చేయడానికి వ్యతిరేకిస్తూ ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు పిర్యాదు చేయనున్నట్లు జర్నలిస్టులు తెలిపారు.తహసిల్దార్ రమేష్ బాబు అందుబాటులో లేకపోవడంతో సీనియర్ అసిస్టెంట్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో శంకరపట్నం జర్నలిస్ట్ సంఘం గౌరవ అధ్యక్షుడు గోపు శ్రీనివాస్ రెడ్డి,సలహాదారుడు కోరిమి వెంకటస్వామి,అధ్యక్షుడు కోరెం శ్రీనివాస్ రెడ్డి, జర్నలిస్ట్ లపై దాడుల వ్యతిరేక కమిటీ కన్వీనర్ దేవునూరి రవీందర్ ప్రధాన కార్యదర్శి బూర్ల వెంకటేష్,సోషల్ మీడియా కన్వీనర్ కోరిమి సంతోష్,ఉపాధ్యక్షుడు తాళ్ళపెల్లి సాగర్,పల్లె స్వరూప సహాయ కార్యదర్శి కత్తెరమల్ల కిరణ్,అధికార ప్రతినిధులు బక్కి ప్రనుదీప్,గరిగే రంజిత్,ప్రచార కార్యదర్శి తుమ్మ సుధాకర్,కోశాధికారి గొర్ల అనిల్ కార్యవర్గ సభ్యులు దేవునూరి రాకేష్,ఎలుకపెల్లి సుదీర్,బక్కీ అనిత్ కుమార్,పెద్ది గట్టయ్య,తాళ్ళ సురేష్,మోరే పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.హెచ్.జీ లకు బ్యాంక్ రుణాల్లో జిల్లాకు అవార్డ్, వరుసగా రెండో సారి



**వేములవాడ , మే 09 (మన వార్త ప్రతినిధి జాల సురేష్ రెడ్డి)**
ఎస్ హెచ్ జీ లకు బ్యాంక్ లింకేజీ రుణాలు అందించడంలో ఉత్తమ సేవలు అందించిన జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ బాధ్యులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అభినందించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి లక్ష్య సాధనలో భాగంగా ఎస్ హెచ్ జీ లకు బ్యాంక్ లింకేజీ రుణాలు ఇప్పించిన జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు, సిబ్బందిని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అభినందించి, అన్ని విభాగాల్లో ప్రథమ స్థానంలో ఉండేలా కృషి చేయాలని ఆకాంక్షించారు.అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. బ్యాంకులింకేజి ద్వారా స్వశక్తి సంఘ సభ్యులకు ఋణాలు ఇప్పించడంతో వారు ఆర్థికంగా ఎదుగుతున్నారని వివరించారు. జిల్లాలో బ్యాంకులింకేజి 2024-25 సంవత్సరం నకు గాను లక్ష్యం 7969 సంఘాలు రూ. 533.73 కోట్లు కాగా 4376 సంఘాలు రూ,, 542.30 కోట్లతో 102 ప్రగతి సాధించినందున.. అలాగే ఫర్ గ్రూప్ ఫైనాన్స్ రూ 12.48 లక్షలు ఇవ్వటంలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉండటం వలన రాష్ట్ర స్థాయిలో జిల్లాకు అవార్డు రావటం వచ్చిందని తెలిపారు. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క , ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్, సీఈవో సెర్ప్ దివ్య దేవరాజన్ నుంచి డి ఆర్ డి ఓ, అదనపు డి ఆర్ డి ఓ, డిపిఎం తదితరులు, జిల్లా సమాఖ్య ప్రెసిడెంట్ సరిత స్వీకరించారని తెలిపారు. 99.74 శాతం రికవరీ,బ్యాంకులింకేజి రికవరీ 99.74%, రాష్ట్రంలో జిల్లా రెండవ స్థానంలో ఉందని, 2023- 24 ఆర్థిక సంవత్సరంలో కూడా లక్ష్య సాధనలో భాగంగా బ్యాంకు లింకేజి 106 శాతం సాధించినందుకు గాను జిల్లాకు అవార్డు ఇచ్చారని, ఎస్ హెచ్ జి లకు ఎంటర్ ప్రైజెస్ గ్రౌండింగ్ 100 శాతం చేశారని కలెక్టర్ వెల్లడించారు.రుణాలతో ఆర్థిక ప్రగతి,మహిళా సంఘాల బాధ్యులు జిల్లాలో బ్యాంకులింకేజి ద్వారా ఋణం తీసుకుని నూనె మిల్లులు, బిర్యాని పాయింట్స్, టిఫిన్ సెంటర్, పచ్చళ్ళు, మిల్లెట్స్ పిండి, లడ్డు ఇతర పదార్థాలు , కిరాణం దుకాణాలు, బ్యూటి పార్లర్లు , సారీ సెంటర్స్, జిరాక్స్ సెంటర్స్ ,క్యాంటిన్, ఈవెంట్ మేనేజ్ మెంట్, డైరీ ఉత్పత్తులు, గేదెల పెంపకం వివిధ రకాల ఆధాయాభివృద్ధి కార్యక్రమాల ద్వారా ఆర్థిక ప్రగతి సాదిస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఆ పిల్లల ఉన్నత విద్యాభ్యాసానికి కూడా రుణాలు సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం కూడా ఇందిరా మహిళా శక్తి లక్ష్యం ఈ 2025-26 సంవత్సరం డిసెంబర్ లోపు పూర్తి చేసి రాష్ట్రంలో జిల్లాని ప్రథమ స్థానంలో ఉంచాలని కలెక్టర్ సందీప్ కుమార్తె ఆకాంక్షించారు.కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి శేషాద్రి, అదనపు అధికారి శ్రీనివాస్, డిపిఎంలు సీసీలు జిల్లా సమాఖ్య బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల మరణించిన పలు కుటుంబాలను పరామర్శించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి



**వేములవాడ , మే 09 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
వేములవాడ పట్టణంలో ఇటీవల మరణించిన, గుండా వరలక్ష్మీ %ఒ% గొట్టం మయాంక్ (18) కుటుంబాలను పరామర్శించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మరియు మాజీ కౌన్సిలర్లు మారం కుమార్, జోగిని శంకర్, సిరిగిరి చందు, నీలం శేఖర్ మాజీ ఎంపీటీసీ అయిలవేణి రాజేందర్ తదితరులు.

## ధాన్యం కొనుగోలు బాధ్యత ప్రభుత్వానిదే...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 9 (మన వార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ సొసైటీలో గత నెల రోజులుగా రైతులు ధాన్యాన్ని రైతు వేదిక వద్ద ఆరబోసుకొని ఉన్నాగాని ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని ధాన్యం పాడైతే దానికి ప్రభుత్వం బాధ్యత వహించాలని రైస్ మిల్లర్స్ దోపిడీకి రైతులు బలవుతున్నారని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ విమర్శించారు. శుక్రవారం సుజాతనగర్ సొసైటీ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద తడిసిపోయిన ధాన్యాన్ని పరిశీలించిన తెలంగాణ రైతు సంఘం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజులుగా ధాన్యం ఎండకు ఎండి అకాల వర్షాలకి తడిసి మొలకలు వస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని పక్కనే ఉన్న రెండు మిల్లులకి ధాన్యం సరఫరా చేయడానికి అధికారులు మీనమేషాలు లెక్కబెడుతున్నారని ఆయన విమర్శించారు ధాన్యం ప్రభుత్వ రూల్స్ ప్రకారం కాటా వేసి పంపిస్తున్న గాని రైస్ మిల్లర్స్ అధిక లాభాలకు ఆశపడి ఐదు కేజీలు చొప్పున ధాన్యం తరుగును పేరుతో అదనంగా ఇస్తేనే తీసుకుంటామని నిర్మొహమాటంగా వెనక్కి తిప్పుతున్న పరిస్థితి దీనిపై అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదని ఆయన అన్నారు ఒక వైపు వర్షాలు వస్తున్న 60 లారీల ధాన్యం సొసైటీ యార్డ్లో నిలువ ఉందని దీనిపై జిల్లా కలెక్టర్ డి సి ఓ సివిల్ సప్లై అధికారులు స్పందించడం లేదని రైతులు గగ్గోలుగా మొత్తుకుంటున్న పై అధికారుల నుంచి ఎటువంటి స్పందన లేదని ఆయన అన్నారు రైతులు అన్ని విధాలుగా ఇబ్బందులకు గురవుతుంటే జిల్లా మంత్రిగా ఉన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల దృష్టికి తీసుకెళ్లిన గాని ఎటువంటి స్పందన లేదని రైతులు వాపోతున్నట్టు ఆయన పేర్కొన్నారు ఇప్పటికైనా రైతు అధికార యంత్రాంగం కదిలి తక్షణం ప్రతి ధాన్యపు గింజలు కొనుగోలు చేయాలని లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాది రైతు ప్రభుత్వం చెబుతూ ప్రతి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పారని చెప్పిన ప్రకారం సుజాతనగర్ జిల్లా కేంద్రంలో దగ్గరగా ఉన్నటువంటి కేంద్రంలోని ఇటువంటి సమస్య ఉంటే మిగతా జిల్లాలో పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు కున్సోత్ ధర్మ కౌలు రైతుల సంఘం రాష్ట్ర నాయకులు పుల్లయ్య రైతు సంఘం మండల నాయకులు కొండే కృష్ణ కున్సోత్ కిషన్ కిషన్ హరి మౌలాలి భగవాన్ శ్యామ్ నరసింహా రావు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ నియంత్రణ ఎల్ఎంఐఎస్ పై ఒక రోజు అవగాహన




**-సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మనోహర్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 09 / మన వార్త జిల్లా ప్రతినిధి**

డీఎంహెచ్ఓ డాక్టర్ మనోహర్ ఆధ్వర్యంలో ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల , కామ్యూనిటి హెల్త్ సెంటర్స్ , జిల్లా ఆసుపత్రుల ఫార్మసి ఆఫీసర్స్ లకు “అనీమియా ముక్త్ భారత్” , “కుటుంబ నియంత్రణ -%వాఏ×ూ%” పై ఒక రోజు అవగాహన కార్యక్రమం భువనగిరి ఐడిఓసి మినీ మీటింగ్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఎవరైతే టార్గెట్ గ్రూప్స్ వున్నారో ఆనగా గర్భిణీ స్త్రీ లు , పాలిచ్చు తల్లులు , చిన్నపిల్లలు , టీన్ ఏజ్ , అర్హులైన స్త్రీలు ఎంత మంది ఉన్నారో ఫార్మసి ఆఫీసర్స్ డాటా తీసుకుని వారికీ సరిపడా ఐరన్ టాబ్లెట్స్ , మొదలైనవి సంబంధిత కేంద్ర , రాష్ట్ర పోర్టల్స్ ద్వారా ఇండెంట్ పెట్టి జిల్లాకు సరిపడినంతగా తెప్పించి ఉపయోగించుట ద్వారా జిల్లాలో ఎవరు కూడా రక్తహీనత బారిన పడకుండా చూడాలని , ఈ కార్యక్రమం మహిళా శిశు సంక్షేమ శాఖ , విద్యా శాఖ సమన్వయము తో సమర్ధవంతంగా నిర్వహించాలని ఆదేశించడం జరిగింది. జిల్లాలో అలాగే మండలలో ఏ ఒక్కరు రక్తహీనత తో భాధ పడకుండా చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలియజేశారు. కుటుంబ నియంత్రణ గురించి మాట్లాడుతూ తాత్కాలిక కుటుంబ నియంత్రణ లబ్దిదారుల వివరాలను , ఇండెంట్ న వివరాలను కూడా జిల్లా స్థాయి నుండి , ఆశా స్థాయి వరకు ఆన్లైన్ ద్వారా చేయుట జరుగుతుందని తెలియడం జరిగింది. తాత్కాలిక కుటుంబ నిసంత్రణ కు సంబందించిన ఐయుడి , ఐయుసిడి , మాల-ఎన్ , మాల-డి , ఓరల్ పిల్స్ , నిరోద్ , అంతరమగు మొదలగున్నవి అన్ని పీహెచ్సీ , సిహెచ్సి , జిల్లా ఆసుపత్రి లో అందుబాటులో ఉండేలా చూడాలని , అర్హులైన వారు వాడుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించడం జరిగింది. డాక్టర్ యశోద , మాత శిశు ప్రోగ్రాం అధికారి కార్యక్రమ నిర్వాహకురాలు మాట్లాడుతూ ఈ అవగాహనా కార్యక్రమం ద్వారా అవసరమైన అందరికి ఐరన్ టాబ్లెట్లు , సిరపులు , ప్రతి ప్రాధమిక , కమ్యూనిటీ , జిల్లా ఆసుపత్రులలో అవసరానికి తగిన ఇండెంట్ పెట్టి అందుబాటులో ఉండేలా చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిక్షణ ప్రోగ్రాం అధికారిని డాక్టర్ వీణ , శిక్షకులు శ్రీనివాస్ , సీనియర్ ఫార్మసీ అధికారి సత్యవతి , డి పి హెచ్ ఎన్ ఓ అంజయ్య , డివై. డి ఈ ఎం ఓ వసంత , హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ , హెల్త్ ఎడ్యుకేటర్ , ఫార్మసి ఆఫీసర్స్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## లైసెన్స్ సర్వేయర్లు శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**-ఒక ప్రకటనలో వెల్లడించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 09 / మన వార్త జిల్లా ప్రతినిధి**



లైసెన్సు సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ యం.హనుమంత రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి , అర్హత గల అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి ఈనెల 17వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అభ్యర్థులు ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం) ఒక అంశంగా ఉండి కనీసం అరవై శాతం మార్కులతో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఐటిఐ నుండి డ్రాఫ్ట్ మన్ (సివిల్) , డిప్లమా సివిల్ , బీటెక్ సివిల్ లేదా ఇతర సమానమైన విద్యా అర్హత కలిగి ఉండాలి. శిక్షణ ఫీజు ఓసి అభ్యర్థులకు రూ. 10,000/- లు , బీసీ అభ్యర్థులకు రూ. 5,000/- లు , ఎస్సీ /ఎస్టీ అభ్యర్థులకు రూ. 2,500/- చొప్పున చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రంలో మొత్తం 50 పనిదినాలలో తెలంగాణ అకాడమీ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వబడు తుందని తెలిపారు. అభ్యర్థులు మీసేవ కేంద్రాల ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు జిల్లా సర్వే , రికార్డుల కార్యాలయం , కలెక్టరేట్ , యదాద్రి భువనగిరి జిల్లా సెల్ నెంబర్లు 9177773713: 9640043847 లకు సంప్రదించాలని సూచించారు.

## మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి కౌన్సిలింగ్



**వేములవాడ మే 09 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గత పది రోజులుగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వాహనదారులకు శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో సీ.ఐ వీర ప్రసాద్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మరోసారి మద్యం తాగి వాహనాలు నడపకుండా ఉండేందుకు తనిఖీల్లో పట్టుబడిన వారి చేత ప్రమాణం చేయించి అనంతరం వారికి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీ.ఐ వీర ప్రసాద్ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపిన 100మందికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని అన్నారు. మద్యం త్రాగి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురి కావద్దని వాహనదారులకు సూచించారు. మద్యం త్రాగి వాహనాలు నడుపుతూ పదే పదే పట్టుబడినా వారికి జరిమానాతో పాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందని అన్నారు. కౌన్సిలింగ్ అనంతరం పట్టుబడిన వారినీ కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై రాజుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్ణగిరి శ్రీ పద్మావతి అమ్మవారికి ఘనంగా కుంకుమార్చన..



**ఆహా ఏమి భాగ్యము స్వర్ణగిరీశున్ని నిత్య కల్యాణ మహోత్సవము.**

**-ఘనంగా వెంకన్న స్వామికి తోమాల సేవ..బంగారు బావి నుండి సువర్ణ తీర్థం...**

**-లోక కళ్యాణం కోసం సుదర్శన నరసింహ ఆవాహనం...**

**-ఘనంగా శ్రీనివాసుడి తిరువీధి ఉత్సవం..బంగారు ఉయ్యాలపై దర్శనమిచ్చిన వెంకన్న...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 09 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శుక్రవారం రోజు ఉదయం సుప్రభాతం సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు , ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు తెలిపారు. వేసవి సెలవులు కావడంతో స్వర్ణగిరి దివ్య క్షేత్రానికి భక్తుల తాకిడి మరింత ఎక్కువైనందున భక్తుల సౌకర్యార్థం తగు ఏర్పాట్లు చిన్నపిల్లలకు వృద్ధులకు త్రాగునీటి ఏర్పాట్లు , చలువ పందిళ్ళ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్య కరములచే వందలాది భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు.అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3300 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈరోజు సాయంత్రం 6: 30 నిమిషాలకు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమివ్వగా అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామి వారిని మహా మంగళ హారతులను సమర్పించారు..అనంతరం భక్తులు శ్రీవారినీ నయనానందకరంగా దర్శించుకుని ఆనంద పరవశులైనారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకలైశ్వర్య ప్రధాయిని అయిన శ్రీ పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో , విశేష కుంకుమార్చన సేవను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## ఈనెల 20న కోర్టు ఆవరణలో కార్మికులకు న్యాయ విజ్ఞాన సదస్సు..వైద్య శిబిరం ఏర్పాటు చేయాలి




**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 09 / మన వార్త జిల్లా ప్రతినిధి**

జిల్లా న్యాయస్థానా కార్యదర్శి వి. మాధవి లత శుక్రవారం రోజున భువనగిరి సహాయ కార్మిక శాఖ అధికారి సయ్యద్ మోహినుద్దీన్ తో సమావేశం నిర్వహించిన అనంతరం ఈనెల 20వ తేదీన కోర్టు ఆవరణలో అసంఘటిత కార్మికులకు న్యాయవిజ్ఞాన సదస్సును , వైద్య శిబిరాన్ని నిర్వహించుటకు అలాగే ఈ కార్యక్రమ నిర్వహణకు తగు చర్యలు తీసుకొనుటకు సూచనలు చేస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ కు లేఖ రాస్తు సహాయక కార్మిక అధికారికి అందజేశారు. ఇందు మూలంగా న్యాయమూర్తి మాట్లాడుతూ అసంఘటిత కార్మికులకున్న కార్మిక చట్టాల హక్కులు , రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వాల పథకాల లబ్ది మొదలగు అంశాలపై , అసంఘటిత కార్మికులకు కార్మిక గుర్తింపు కార్డులను తీసుకొని తద్వారా వచ్చే ప్రభుత్వ రాష్ట్ర ప్రభుత్వ కేంద్ర ప్రభుత్వ పథకాలు పథకాల లబ్ధిని పొందాలని తెలియజేస్తూ ఇదే నెల 20వ తేదీ నాడు నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సుకు అసంఘటిత , ఇతర కార్మికులు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## మిస్ వరల్డ్ ల పర్యటనకు ఘనంగా స్వాగతించేలా ఏర్పాట్లు




**-జిల్లా కలెక్టర్ హనుమంతరావు వెల్లడి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 09 / మన వార్త జిల్లా ప్రతినిధి**

శుక్రవారం జిల్లా కలెక్టర్ ఈనెల 15వ తేదీ సాయంత్రం ప్రపంచ సుందరి మణులు పోచంపల్లి చేనేత వస్త్ర పరిశ్రమ మ్యూజియంను తిలకించేందుకు పర్యటించనున్న నేపథ్యంలో రాష్ట్ర సంచాలకులు డాక్టర్ లక్ష్మి ఐఏఎస్ తో డి.సి.పి ఆకాంక్ష్ యాదవ్ , అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వీరారెడ్డి లతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రపంచ ప్రఖ్యాత చేనేత గ్రామంగా యునెస్కో గుర్తింపు పొంది నందున , సంస్కృతి సంప్ర దాయాలతో మ్యూజియంను పచ్చదనంతో , పూలమొక్కలతో అందంగా తీర్చిదిద్దుతామన్నారు.మ్యూజియంలో చూపరులను ఆకర్షించేలా చేనేత వస్త్రాల అందమైన ఫోటోలు ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను పుణికి పుచ్చుకున్న చేనేత వస్త్ర పరిశ్రమ ప్రపంచవ్యాప్తంగా ఆదరణ చురగొంటున్న తరుణంలో భూదాన్ పోచంపల్లి చేనేత పరిశ్రమ ఇకపై మరింతగా విశ్వ వ్యాప్తం కానున్నదని , విశ్వసుందరిలను సాదరంగా ఆహ్వానించేందుకు అందుకు తగినట్లుగా మర్యాదగా హుందాగా ప్రవర్తించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ముందుగా కోలాటంతో స్వాగతం పలుకుతామన్నారు.అనంతరం వివిధ స్టాల్స్ తో ఇక్కత్ ప్రాముఖ్యతను వివరిస్తూ సింగిల్ ఇక్కత్ , డబల్ ఇక్కత్ లను తెలియజేస్తామని వారు కూడా వీక్షించనున్నట్లు తెలిపారు.అంతకు ముందు సంబంధిత అధికారులతో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. పోచంపల్లి మున్సిపాలిటీ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని , చెత్త చెదారం తొలగించాలని మున్సిపల్ , పంచాయతీ అధికారులను ఆదేశించారు .అహ్లాదం ఉట్టిపడేలా స్వాగత ద్వారం గా పోచంపల్లి నిలవాలని ,సంప్రదాయ సిద్ధమైన ఆర్చీలతో , రంగవల్లులతో , ముగ్గులతో , స్వాగత తోరణాలతో పట్టణం అందంగా , విద్యుత్ దీపాలంకరణ చేయాలన్నారు. మీడియా ప్రతి నిధులకు ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ శాఖ , ఫైర్ స్టేషన్ , అధికారులు అప్రమత్తంగా ఉండాలని , వైద్యశాఖ అధికారులు అందుబాటులో ఉండాలని పోచంపల్లిలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి విస్తృత వైద్య సేవలందించాలన్నారు. మున్సిపల్ అధికారులు ఎల్లవేళలా అందు బాటులో ఉండాలని స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని తెలిపారు. పోలీస్ శాఖ అధికారులు భద్రత దృష్టిలో ఉంచుకొని బందోబస్తు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వీరారెడ్డి , జడ్పీ సీఈవో శోభారాణి , టూరిజం కార్పొరేషన్ జనరల్ మేనేజర్ ఉపేందర్ రెడ్డి , చౌటుప్పల ఆర్డీవో శేఖర్ రెడ్డి ఏసీపీలు , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రేణుకా ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఎన్ సీ సంతోష్



**గజ్వేల్ మే 09 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయం లో ఇటీవల అత్యంత వేగంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వైభవంగా నిర్వహించారు శుక్రవారం శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ ఈ సందర్భంగా ప్రజ్ఞాపూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎన్ సీ సంతోష్ వారి మిత్రులను శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి, సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపి జ్ఞాపిక అందజేశారు,అనంతరం ఎన్ సీ సంతోష్ మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అంతా మంచి జరుగుతుందని ప్రజ్ఞాపూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం సుందరంగా నిర్మించడం అభినందనీయమని గౌడ సంఘం సభ్యులను అభినందించారు.

## ఆపరేషన్ సిందూర్ సమయంలో కాంగ్రెస్ పార్టీని డామేజ్ చేయాలని చూస్తున్నారు



**-4 సార్లు పాకిస్థాన్ తో భారత్ యుద్ధం చేసింది.**
**-యుద్ధం జరిగిన మూడు సార్లు దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది.**
**-1947 జవహర్ లాల్ ప్రధాన మంత్రి గా నెహ్రూ ఉన్నారు.**
**-గాంధీభవన్ ప్రెస్ మీట్ లో మాట్లాడిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి**
**-యాదాద్రి భువనగిరి జిల్లా మే / 09 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఆపరేషన్ సిందూర్ సమయంలో కాంగ్రెస్ పార్టీని కొంత మంది డామేజ్ చేయాలని చూస్తున్నారని గాంధీభవన్ లో శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భువనగిరి పార్లమెంట్‌సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ఆపరేషన్ సిందూర్ కు వ్యతిరేకమన్నట్లు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండే దూరదర్శన్ చానల్ లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఖర్గే , ప్రతాప్ సింగ్ ఫొటోలతో ప్రసారం చేశారు. జాతీయ కాంగ్రెస్ పరువునష్టం దావా వేసిందన్నారు. పాకిస్థాన్ పై భారత్ మొదలు పెట్టిన ఉగ్రవాద వ్యతిరేక చర్యలను కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుందన్నారు. దేశ వ్యాప్తంగా త్రివిధ దళాలకు మద్దతుగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి త్రివిధ దళాలతో ర్యాలీ చేశారు. పార్టీలకు అతీతంగా త్రివిధ దళాలు తీకునే నిర్ణయానికి కాంగ్రెస్ మద్దతు ఇస్తుంది. ఇప్పటికి 4 సార్లు పాకిస్థాన్ తో మనకు యుద్ధం జరిగిందని సందర్భంగా భువనగిరి ఎంపి గుర్తు చేశారు. యుద్ధం జరిగిన మూడు సార్లు దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. 1947 జవహర్ లాల్ ప్రధాన మంత్రి గా నెహ్రూ ఉన్నాడు. 1971 బంగ్లాదేశ్ ప్రత్యేక దేశం కోసంఈస్ట్ పాకిస్తాన్ పై ఇందిరా గాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు యుద్ధం జరిగింది. 1999 వాజపేయి ప్రధానిగా ఉన్నప్పుడు కార్గిల్ యుద్ధం జరిగుంది. కాంగ్రెస్ అన్ని విధాలుగా సహకరించింది. సోఫియా ఖురేషి , యువీక సింగ్ ఇద్దరు మహిళలు యుద్ధంలో పాల్గొన్నారు. ఇద్దరు మహిళలు ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్ ను ఎటాక్ చేయడం దేశం గర్విస్తుందన్నారు. ఏప్రిల్ 25న ఐఎంఎఫ్ 7 బిలియన్ డాలర్ల లోన్ సాంక్షన్ చేయాలని చుస్తే , పాకిస్థాన్ ఐఎంఎఫ్ తో ఉగ్ర చర్యలకు పడుతుందని కాంగ్రెస్ నేత జైరాం రమేష్ అలర్ట్ చేసారు. కాంగ్రెస్ ఎప్పుడు యుద్ధం సమయంలో ప్రజలకు మంచి జరగాలని కోరుకుంటుందని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**నార్సింగివేే 09(మన వార్త ప్రతినిధి నరేందర్ )**

మెదక్ జిల్లా నార్సింగి మండలం శేరిపల్లి గ్రామంలో లబ్దిదారుడి కి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మెదక్ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్ చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. గ్రామానికి చెందిన జంగర్ల రామకృష్ణ ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందాడు. సిఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా ఆయనకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారం తో చెక్కు మంజూరు కాగా గోవర్ధన్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు లబ్ధి దారుడి కి అందజేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ,ఎమ్మెల్యే రోహిత్ ఎల్లప్పుడూ ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తారని,పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు. చెక్కును మంజూరు చేయించి నందుకు రామకృష్ణ ఎమ్మెల్యే కు, సహాయ సహకారాలు అందించిన గోవర్ధన్, కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాళ్ల కృష్ణ గౌడ్, శ్రీరాం భారత్, గజ్వేల్లి లక్ష్మీ నరసింహులు, తాళ్ల చిన్న కృష్ణ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ సిహెచ్ బాలాజీ, రాములు, కందరి చిన్నబాబు, బాబు, శ్రీనివాస్ యూత్ సభ్యులు బాలకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, సత్యం, మల్లేశం, యాదగిరి, సత్యనారాయణ, నర్సింలు, చంద్రం, సంతోష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## బాలు మామ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.**
**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 09 / మన వార్త జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం హంగర్ల గ్రామంలో శుక్రవారం రోజున కురుమల ఆరాధ్య దైవం బాలు మామా విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య , జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్యకు కురుమ కులస్తులు ఘనంగా స్వాగతం పలికిన అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ కర్ణాటక , మహారాష్ట్ర , తెలంగాణ సరిహద్దులు గల త్రివేణి సంగమంగా పిలిచే జుక్కల్ నియోజకవర్గంలో మూడు రాష్ట్రాల సంస్కృతులు , సాంప్రదాయాలు కలగలిసి జుక్కల్ నియోజకవర్గ ప్రజలు ఆధ్యాత్మిక , భక్తి భావనలు అత్యధికంగా కలిగి ఉంటారని అన్నారు. బాలు మామ 1892 సంవత్సరంలో కర్ణాటకలోని బెలగాం జిల్లాలో జన్మించారాని , గొప్ప శివ భక్తుడిగా ప్రాచుర్యం పొందిన బాలు మామ ఒక వైపు ఆధ్యాత్మిక ప్రచారం చేస్తూ , మరోవైపు సమాజంలోని బలహీన వర్గాల ప్రజలను చైతన్య పరుస్తూ వారి విద్యాభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. ఆధ్యాత్మికత , భక్తి భావనలు వెల్లి విరిసే జుక్కల్ నియోజకవర్గంలో ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా శాంతి , సామరస్యాలు పెంపొందాలని బీర్ల అయిలయ్య ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కురుమ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## బునియాది గాని కాలువ నీరు తాత్కాలికంగా నిలుపుదల



**ఒక ప్రకటనలో వెల్లడించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు.**
**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 0 9 / మన వార్త జిల్లా ప్రతినిధి**

వార్షిక నిర్వహణ పనుల నిమిత్తము బునియాది కాలువ నిర్మాణం చేపట్టినందున నీటిని తాత్కాలికంగా నిలుపుదల చేయడం జరిగిందని, రైతుల సహకరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు విజ్ఞప్తి చేశారు. మే 10వ తేదీ నుండి జూలై 10వ తేదీ వరకు కాలువ గేట్ల వార్షిక సవర రక్షణ పనుల నిమిత్తం కాలువ ద్వారా నీటి విడుదల తాత్కాలికంగా నిలిపివేయడం జరిగిందన్నారు. ఈ కాలువ పై ఆధారపడి జీవిస్తున్న రైతులు తమ వ్యవసాయ కార్యకలాపాలు ముందుగానే ప్రణాళిక చేసుకోవాలని సూచించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకంలో అవకతవకలు ఆందోళన చేపట్టిన రైతన్నలు



**మే 09( మన వార్త ప్రతినిధి నరేందర్ )**

చేగుంట మండలం మక్కరాజ్ పేట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకంలో అవకతవకలు జరగడం తో రైతులు కొనుగోలు కేంద్రం వద్ద ఆందోళన చేపట్టారు, ఆరుకాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని చెప్తూనే తూకంలో ఇలా మోసం చేయడం ఎంతవరకు సమంజసమని రైతులు అధికారులను ప్రశ్నించారు, కొనుగోలు కేంద్రం వద్ద తూకంలో మోసాలు జరగడంతో చేగుంట తహసిల్దార్ శ్రీకాంత్ కు రైతులు ఫోన్లో సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించిన తహసిల్దార్ శ్రీకాంత్ కొనుగోలు కేంద్రం వద్దకు చేరుకొని తూకం చేసిన ధాన్యాన్ని పరిశీలించారు, తహసిల్దార్ శ్రీకాంత్ సంఘటన స్థలానికి చేరుకొని ఐకెపి ఎపిఎం, అధికారుల కోసం సుమారు రెండు గంటలు వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది, దీంతో ఐకెపి అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది, రెవెన్యూ అధికారులు వచ్చినా ఐకెపి సిబ్బంది సమయానికి రాకపోవడంతో రైతులు మరింత ఆగ్రహానికి గురయ్యారు,ఇప్పటికే 13 లారీల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం నుంచి తరలించినట్టు నిర్వాహకులు సూచించారు, రైస్ మిల్లులో ధాన్యం తక్కువ వస్తుందని కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు రైస్మిల్ యజమానులు సూచించినట్టు నిర్వాహకులు తెలిపారు, క్వింటాల్కు 5 కిలోల ధాన్యం ఎక్కువగా పోయిందని దీంతో రైతులు తీవ్ర నష్టానికి గురయ్యారని, దళారులను నమ్మి మోసపోవద్దు చెప్తూనే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే రైతులకు ఇలా మోసాలు చేయడం ఏమిటని, నిర్వాహకరాలు అనిత పై ఆగ్రహం వ్యక్తం చేశారు, నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్ చేశారు, తహసిల్దార్ శ్రీకాంత్ ఐకెపి ఎపిఎం లక్ష్మీనరసమ్మ, సీసీలతో పాటు నిర్వాహకులతో మాట్లాడీ వివరాలు అడిగి తెలుసుకున్నారు, అనంతరం తహసిల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న నిర్వాహన తొలగించి ధాన్యం తూకం చేసేందుకు నూతన కాంటలను ఏర్పాటు చేయిస్తానని, రైతులకు న్యాయం చేస్తామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు వెళ్లకుండా ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీకాంత్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్, ఐకెపి ఎపిఎం లక్ష్మీనరసమ్మ, సీసీలు, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు

## రేషన్ దుకాణాలను తనిఖీ చేసిన తహసిల్దార్ మన్నన్



**చిన్న శంకరం పేట మే 09(మన వార్తా ప్రతినిధి నరేందర్)**

చిన్న శంకరంపేట మండలంలోని చందాపూర్, శంకరాజ కొండాపూర్, గ్రామాలలోని రేషన్ దుకాణాలను చిన్న శంకరం పేట మండల తహసిల్దార్ మన్నన్ తనిఖీ చేశారు, లబ్ధిదారులకు అందజేస్తున్న సన్నబియ్యాన్ని ఆయన పరిశీలించారు, లబ్ధిదారులతో మాట్లాడి సన్న బియ్యం కోసం అడిగి తెలుసుకున్నారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సన్న బియ్యం పంపిణీ చేయాలని రేషన్ డీలర్లకు ఆయన సూచించారు, బియ్యం సరఫరా లో ఏవైనా ఇబ్బందులు కలిగితే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు, ప్రభుత్వం సరఫరా చేసిన సన్నబియ్యాన్ని ఎవరైనా దుకాణాదారులు కొనుగోలు చేసిన, లబ్ధి దారులు అమ్మిన వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు,

## మార్లవే గ్రామాన్ని సందర్శించిన తెలంగాణ రాష్ట్రగ్రంథాలయ పరిషత్ చైర్పర్సన్ రియాజ్

**-స్వాగతం పలికిన మార్ల వాయి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కనక ప్రతిభ...**

**జైనూర్ మే 8 ( మన వార్త )** ప్రతినిధి ఆదివాసుల ఆత్మబంధువు డార్ఫ్ దంపతులకు నివాళులు అర్పించిన రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్పర్సన్ రియాజ్. డార్ఫ్ మ్యూజియం,హైమన్ డార్ఫ్ రీడింగ్ రూమ్, పుణ్య దంపతుల సమాధులను సందర్శించి వారు చేసిన సేవల చరిత్ర వివరాలను అడిగి తెలుసుకున్నారు. %ణతీ% రియాజ్ మాట్లాడుతూ నేను కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ గా ఉన్నపుడు హైమన్ డార్ఫ్ యొక్క చరిత్ర కొంత వరకు అవగాహన ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే గ్రూప్ పరీక్షల్లో కూడా వారి యొక్క ప్రశ్నలను చాలాసార్లు పరీక్ష పేపర్లో మా కమిటీ సభ్యులు డార్ఫ్ గురించి ప్రచురించడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో విద్యా కమిటీ మెంబర్ కొనసాగుతున్న తరుణంలో..డార్ఫ్ యొక్క చరిత్రను చాలా సార్లు మా కమిటీ సభ్యులు ప్రస్తావించడం జరిగింది. ఈ రోజు అదృష్టంగా భావిస్తున్నాను..డార్ఫ్ నివసించిన మార్ల వాయి పుణ్యభూమి గ్రామాన్ని సందర్శించినందుకు సంతోషిస్తున్నాము హైమన్ డార్ఫ్ రీడింగ్ రూమ్ ని మారుమూల ట్రైబల్ గ్రామంలో ప్రారంభించడం మంచి ఆలోచనని వారు కొనియాడారు. అనంతరం గ్రామస్తులతో కలసి మాజీ సర్పంచ్ కనక ప్రతిభ డార్ఫ్ గ్రంథాలయానికి చరిత్ర గల పుస్తకాలు,డిజిటల్ లైబ్రరీ మార్చుటకు సౌకర్యాలు కల్పించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది వారి వెంట పాల్గొనవారు. పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయం చైర్మన్ అన్నయ్య గౌడ్, కొమురం భీం జిల్లా డిసిసి విశ్వప్రసాద్ రావ్, అదేలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క, ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జై నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కూడ్మే త విశ్వనాథ్, మూడు మండలాలు అధ్యక్షుడు, పెందూరు ప్రకాష్, షేక్ ఇస్లాం, సుద్దాల శ్రీనివాస్, సుద్దాల ఆనంద్, హైదర్, మార్కెట్ డైరెక్టర్ ఆడే అమృత్, కోట్నాక్ దోలత్, పవన్, మాజీ వైస్ ఎంపీపీ చర్ల లక్ష్మణ్, కనక గంగారం, చందన్, సార్ మేడిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధులు చెక్కులు పంపిణీ



**గంభీరావుపేట మే 9 మన వార్త ప్రతినిధి.**

రూపాయలు1,70,000:00 గంబీరావుపేట మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో లక్ష డెబ్బై వేల రూపాయల సియం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్దారులకు పంపిణీ చేయడం జరిగినది,అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందిన, నరాని మయూరి, బంగ్లా చంద్రకళ, టేకుమల్ల శంక్రీస్, కాశ లింగవ్వ, అస్త్ర బేగం, గుండెల్లి చంద్రకళ, కు ఈరోజు చక్కలను అందించడం జరిగినది, ఈ సందర్భంగా, సహకరించిన కేకే మహేందర్ అన్నకు ఆది శ్రీనివాస్ కి పొన్నం ప్రభాకర్ గారికి హమీద్ కి కార్యకర్తలకు, లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు, హమీద్ మాట్లాడుతు,కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో నిరుపేదలకు అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వారికి ఆరోగ్యశ్రీ కింద మూడు లక్షల నుండి పది లక్షల రూపాయల వరకు పెంచిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని వారన్నారు, కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనలో బడుగు బలహీన వర్గాలకు ఈ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం రోజుకు 18 గంటలు కాంగ్రెస్ పార్టీ అధినాయకులు, కార్యకర్తలు పనిచేస్తున్నారని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు,గత ప్రభుత్వాలు నిరుపేదలకు చెందవలసిన సీఎం నిధుల చెక్కులను లబ్దారులకు పంపిణీ చేసే క్రమంలో కమిషన్లు పొందిన దుర్మార్గపు చర్యకు పాల్పడిన గనత గత ప్రభుత్వానిది,కానీ కాంగ్రెస్ ప్రజాపాలన లో ఎక్కడా ఒక్క పైసా ఆశించకుండా ప్రజా సేవ చేయడం కాంగ్రెస్ లక్ష్యమని భావించి ప్రజాసేవే మా బాధ్యత గా కార్యకర్తలు పనిచేస్తున్నారని గర్వపడుతున్నాను,అని సంతోషాన్ని వ్యక్తపరిచారు,ఈ కార్యక్రమంలో, పార్టీ సోషల్ మీడియా శనిగరపు శంకర్, ఏఎంసీ డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్, మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య, యువ నాయకులు దేశెట్టి రాజశేఖర్, లక్కం నాంపల్లి సినియర్ నాయకులు, జంగం రాజులు, బంగ్ల రాజు గౌడ్, బంటు ప్రసాద్, టేకుమల్ల ప్రవీణ్.

## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తహసిల్దార్



**చిన్న శంకరంపేట మే 09( మన వార్తా ప్రతినిధి నరేందర్ )**

చిన్న శంకరంపేట మండలంలోని జంగారాయి, చందాపూర్, ఎస్ కోండాపూర్ గ్రామాలలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను చిన్న శంకరంపేట మండల తహసిల్దార్ మన్నన్ పరిశీలించారు, ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని, ధాన్యాన్నికి సంబంధించిన వివరాలను ట్యాబ్లో వెంటనే నమోదు చేసి రైతులకు త్వరగా డబ్బులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన నిర్వాహకులను ఆదేశించారు,

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శ



**జమ్మికుంట, మే 09( మన వార్త ప్రతినిధి):**
మృతురాలి కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తుమ్మేటి ప్రవీణ్ రెడ్డి పరామర్శించారు. జమ్మికుంట మండలం శాయంపేట గ్రామానికి చెందిన పుల్యాల ఓదెమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మృతురాలి కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తుమ్మేటి ప్రవీణ్ రెడ్డి శుక్రవారం ప్రమర్శించి మృతురాలు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తుమ్మేటి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ పుల్యాల ఓదెమ్మ మృతి చెందడం బాధాకరమని ఆ కుటుంబానికి తీరని లోటునన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు,పాతకాల అరుణ్ రాచపల్లి రవితేజ వున్నారు.

# ప్రభుత్వం పంపిణీ చేసిన భూమికి హద్దులు నిర్ణయించండి



**ఇల్లంతకుంట మే 09 (మన వార్త ప్రతినిధి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపూర్ గ్రామానికి చెందిన అంబేద్కర్ సంఘ సభ్యులు శుక్రవారం రోజున ఇల్లంతకుంట తహసిల్దార్ ఫారుక్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1978లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ  దళితులకు నివాస స్థలాలు పట్టాలు ఇవ్వడం జరిగిందని అందులో భాగంగా కొన్ని ప్లాట్లకు సంబంధించి భూసేకరణ చేసి పంపిణీ చేయకుండా అలాగే వదిలేశారని గత రెండు సంవత్సరాల క్రితం దళితులు అప్పటి ఎమ్మార్వో గారికి సర్వే చేసి హద్దులు నిర్ణయించడం జరిగింది కానీ అదే సర్వే నెంబర్ లో ఉన్న ఒక రైతు ఈ భూమి తనదే అని ప్రభుత్వం తప్పుగా సర్వే చేసిందని కోర్టు ద్వారా అంబేద్కర్ సంఘ సభ్యులకు నోటీసులు ఇవ్వడం జరిగిందని కాబట్టి స్థానిక రెవెన్యూ అధికారులు మరొకసారి అట్టి భూమిని సర్వే చేసి హద్దులు నిర్ణయించి 1978లో ఎంతమందికి పట్టా ఇష్యూ చేశారో దానికి సంబంధించి పూర్తి వివరాలు ఇవ్వాలని స్థానిక తాసిల్దార్ ఫారుక్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పసుల నరేష్ కుమార్,సీనియర్ నాయకులు పసుల వెంకన్న,గన్నేర నర్సయ్య,అంబేద్కర్ సంఘ సభ్యులు అనిల్,సంజిత్,అనిల్,శ్రీనివాస్ లచ్చయ్య మల్లేశం గ్రామ దళితులందరుపాల్గొన్నారు.

# కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు అందజేత



**ఇల్లంతకుంట మే 09 (మన వార్త ప్రతినిధి):**
రాజన్నసిరిసిల్లా జిల్లా ఇల్లంతకుంట మండలం తిప్పాపూర్ గ్రామానికి చెందిన పాడిరైతు ఏగుర్ల అయిలయ్య-సుగుణ కూతురు వివాహానికి  కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో పుస్తే మట్టెలు అందజేసిన సూపర్వైజర్లు చిట్టి వెంకట్రామిరెడ్డి,గుర్రం సతీష్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ డెయిరీ అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందని అందులో భాగంగా కళ్యాణమస్తు పథకం ద్వారా ఆడబిడ్డ పెళ్ళికి పుస్తే మట్టెలు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షులు అవారు మల్లయ్య,సెక్రటరీ శ్రీహరి,పాల ఉత్పత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ వ్యవస్థలను నిర్లక్ష్యం చేసిన పార్టీలకు బుద్ధి చెప్పాలి



**-రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి దామెర సత్యం..**
**ఇల్లంతకుంట మే 09 (మన వార్త ప్రతినిధి):**
తెలుగుదేశం పార్టీ మానకొండూరు నియోజకవర్గం లోని ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 2024-26 సంవత్సరమునకు సభ్యత్వం పొందిన పార్టీ శ్రేణులకు శుక్రవారం రోజున రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి దామెర సత్యం పార్టీ డిజిటల్ సభ్యత్వ కార్డులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి దామెర సత్యం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అతి త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని,అందుకోసం తెలుగుదేశం పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని,తెలుగుదేశం పార్టీ పైన కొన్ని పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని స్థానిక నాయకులు,కార్యకర్తలు తిప్పికొట్టాలని,అందుకోసం ఇప్పటినుండి తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తూ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని నాయకులకు,కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు పంచాయతీరాజ్ వ్యవస్థలను పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని గ్రామాలలో పాలకవర్గాలు లేకపోవడం వలన అభివృద్ధి కుంటు పడిందని,తెలుగుదేశం పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలలో అధిక స్థానాలు గెలుచుకునే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దామర సత్యం కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కన్వీనర్ గజ బీమ్ కార్ ఎల్లోజి,సీనియర్ నాయకులు చర్ల ప్రతాప్,అనుపురం చిరంజీవి,శ్రీనివాస్,కుమ్మరి నర్సయ్య,ఇమ్మడోజు మల్లికార్జున్, మహిళా నాయకురాలు వసంత,రాజవ్వ,కులాల లక్ష్మి,తారవ్వ,అనసూయ తిరుపతమ్మ తదితర పార్టీ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడమైనది.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి




**- బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేసరి మధుకర్ రావు.**
**జమ్మికుంట/హుజురాబాద్,మే 09( మన వార్త ప్రతినిధి):**
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని హుజురాబాద్ 30వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసరి మధుకర్ రావు కోరారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోసం అనేక హామీలు ఇచ్చి వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మరుక్షణమే అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ నేతలు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీలు నెరవేర్చలేదని ఆయన తెలిపారు. ఇప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపుగా 18 నెలలు కావస్తున్నప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని సక్రమంగా నిలుపుకోలేదని తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు రూ. 2500 ఇస్తామని ఇప్పటి వరకు ఇవ్వలేదని, అలాగే సిలిండర్ ధర 500 రూపాయలకే ఇస్తామని హామీ ఇచ్చినప్పటికి అది సక్రమంగా మహిళలకు అందడం లేదని, ఇందిరమ్మ ఇండ్ల విషయంలో తెలంగాణ ఉద్యమకారులపై కేసులు ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాల విస్తీర్ణంలో ఇంటి స్థలం ఇస్తామని చెప్పి దాని ఊసే లేదని అన్నారు. అలాగే జీవిత పథకం కింద అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి ప్రతి నెల రూ. 4000 రూపాయలు పెన్షన్ ఇస్తామని చెప్పి ఇంత వరకు ఇవ్వలేదని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని ఇవ్వలేదని, రాజీవ్ యువ వికాస పథకం ద్వారా నిరుద్యోగులు ఉపాధి కోసం స్వతహాగా యూనిట్లు పెట్టుకొని ఉపాధి పొందుదామంటే బ్యాంక్ అధికారులు సిబిల్ స్కోర్ ఉంటేనే లోన్లు ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు లేక ఉపాధి వైపు దృష్టి సారిస్తున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇలా అనడం సిగ్గుచేటని అన్నారు. కళాశాల, యూనివర్సిటీలలో విద్యను పూర్తి చేసిన విద్యార్థులకు ఇంత వరకు గత మూడు సంవత్సరాల నుండి ఫీజు రియంబర్స్ మెంట్ రాక విద్యార్థులు అప్పులు చేసి ఫీజులు కట్టారని, కానీ ఇప్పటి వరకు వారికి ఎలాంటి స్కాలర్ షిప్ అందలేదు.  బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటికి ప్రతి వ్యక్తికి ఏదో ఒక సంక్షేమ పథకం అందిందని, అభివృద్ధి అంటేనే కెసిఆర్ అని మధుకర్ రావు తెలిపారు. కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రతీది అమలు చేయాలని ఆయన కోరారు.

# రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ఆమరణ దీక్షకు పూనుకున్నాం: టీజేఎస్,టిడిపి




**శంకరపట్నం:మే09(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలంలోని అంబేద్కర్ కూడలి వద్ద టీజేఎస్,టీడీపీనాయకులు రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేక నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీజేఎస్ జిల్లా కన్వీనర్ మోరే గణేష్,తెలుగుదేశం పార్టీ అడ్ హాక్ కమిటీ పార్లమెంట్ సభ్యులు మోరే ప్రభాకర్ గార్లు మాట్లాడుతూ.. మొలంగూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 703 ప్రభుత్వ పరంపోగు భూమిని భూ అక్రమదారుల నుండి కాపాడి ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనర్టీ  గూడులేని నిరుపేదలకు దక్కాలని వివిధ దశలల్లో నిరసనలు,నిరాహారదీక్షలు, పోరాటాలు చేయడం జరిగిందని అన్నారు. ఈ పోరాటాల ఫలితంగా జిల్లా పాలనాధికారి,శంకరపట్నం మండల రెవెన్యూ అధికారులకు జారీచేయడం జరిగిందనీ,ఫలితంగా రెవెన్యూ అధికారులు సర్వే నెంబర్ 703గల భూమిని సర్వే చేసిన రెవెన్యూ అధికారులు సర్వే చేసిన అధికారులు భూమిలోని హద్దులను ఏర్పరిచి కనీలను పాతడం మరిచారన్నారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులను పలుమార్లు కలిసి ఈ విషయాన్ని విన్నవించుకున్నా,అధికారులు పట్టించుకోకపోవడమే కాకా నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారన్నారు. మరోసారి జిల్లా పాలనాధికారికి విన్నవించుకొన్న పాలనాధికారి మరోసారి ఆదేశాలను జారీ చేసినా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులు ఈనెల 20 లోపు703 సర్వేగల భూమిలో హద్దులను నిర్ణహించి ఖనీలను పాతకపోతే 20/5/2025.రోజున ఆమరణ దీక్షకు పునుకుంటామని టీజేఎస్ జిల్లా కన్వీనర్ మోరే గణేష్,తెలుగుదేశం పార్టీ అడ్ హాక్ కమిటీ పార్లమెంట్ సభ్యులు మోరే ప్రభాకర్ లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్,టిడిపి నాయకులు షాబీర్,వీరమల్లు, శ్యామ్,సాగర్,శివస్వామి, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై భౌతిక దాడులు చేయడం దుర్మార్గపు చర్య



**-ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్..**
**ఇల్లంతకుంట మే 09 (మన వార్త ప్రతినిధి):**
పత్రికా స్వేచ్ఛను హరించడం తగదని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ సాక్షి ఎడిటర్ ఆర్ ధనుంజయ రెడ్డి నివాసంలో చొరబడి సోదాలు చేయడం పత్రిక స్వేచ్ఛను హరించడమే అన్నారు. ప్రశ్నించే గొంతులను నొక్కేస్తారా అని అయన ప్రశ్నించారు. వ్యక్తిగత స్వేచ్ఛను హరించడమే కాకుండా ముమ్మాటికీ పత్రిక స్వేచ్ఛపై జరిగిన దాడిగానే భావిస్తున్నామని అన్నారు. ప్రజా సమస్యలు ను వెలిగెత్తి చాటడంలో,ప్రజా సమస్యల పరిష్కారంలో,జర్నలిస్టులు తమ వంతు పాత్రను పోషిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల పట్ల అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలపై నిరంతరం వారు గొంతుకుని వినిపిస్తూ,ప్రజల పక్షాన నిలబడుతున్నా జర్నలిస్టులపై భౌతిక దాడులు చేయడం దుర్మార్గపు చర్యని ఆయన విమర్శించారు. పత్రిక స్వేచ్ఛపై దాడి ప్రజాస్వామ్యంపై దాడిగానే భావించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల గొంతుక గా నిలుస్తున్న పత్రికలపై ప్రభుత్వాలు కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం రాజ్యాంగ హక్కులను కాలరాచే విధంగా ప్రభుత్వాలు ఉన్నాయన్నారు. పత్రికలు రాసే వాస్తవాలను కొన్నిసార్లు ప్రభుత్వాలు జీర్ణించుకోలేక ప్రభుత్వం చేసిన  తప్పులను ఎత్తిచూపే క్రమంలో ఆ తప్పిదాలు ఎక్కడ  బయటపడతాయేమోనని భయంతో వారిని ఒత్తిడికి గురి చేసే సత్యాలు రాయకుండా పత్రిక స్వేచ్ఛకు విఘాతం కలిగిస్తున్నారు అన్నారు. మీడియా స్వేచ్ఛకు భంగం కలిగితే జర్నలిస్ట్ యూనియన్లన్నీ ఒక తాటిపైకి వచ్చి పోరాడాలని ఆయన కోరారు. జర్నలిస్టులు చేసే పోరాటంలో ఏఐఎస్ఎఫ్ గా సంపూర్ణ మద్దతు ఎప్పుడూ ఉంటుందని. వారితోపాటు బహుముఖ పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. జర్నలిస్ట్ పై జరుగుతున్న దాడులను ప్రజలు ప్రజాస్వామ్యవాదులు మేధావులు అందరూ ముక్తకంఠంతో ఖండించాలని కోరారు.

# ఆపరేషన్ సింధూర్  దిగ్విజయం అవ్వాలి, భారత త్రివిధ దళాలు క్షేమంగా ఉండాలి



**-శుక్రవారం వేములవాడ రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు..**
**వేములవాడ మే 09 ( మన వార్త  ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
భారత సరిహద్దులో కొనసాగుతున్న ఉద్రిక్తతల దృష్ట్యా భారత వైమానిక దళం, నావికాదళం మరియు సైన్యానికి దైవిక బల రక్షణ మరియు ఆశీస్సులు ఉండాలని తెలంగాణ ప్రభుత్వ దేవాదాయ ధర్మాదాయ శాఖ సూచనలననుసరించి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం లో శ్రీ లక్ష్మి గణపతి, శ్రీ పార్వతీ సమేత రాజరాజేశ్వర స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. శౌర్యానికి, ధైర్యానికి ప్రతీకలైన భారత సైనికుల భద్రత, ఆరోగ్యం మరియు శ్రేయస్సు కోసం, అలాగే దేశవ్యాప్తంగా శాంతి మరియు సామరస్యం నెలకొనాలని ఆలయము నందు చండీ సహిత రుద్ర హెూమం నిర్వహించడం జరిగింది. భారతావని పై ఆ పరమేశ్వరుడి కృపా కటాక్షం ఉండాలని, భారత సాయుధ దళాలకు సంపూర్ణ దిగ్విజయం చేకూరాలని దక్షిణ కాశీ గా పేరు గాంచిన వేములవాడ ఆలయ అర్చకులు, ఉద్యోగులుహాకోరుకున్నారు.

# జిల్లా కోర్టు స్పెషల్ గవర్నమెంట్ ఫీడర్ ను సత్కరించిన మోరే గణేష్



**శంకరపట్నం:మే09(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
కరీంనగర్ రెండవ జిల్లా కోర్టు స్పెషల్ గవర్నమెంట్ ఫీడర్ జనగామ నరేష్ ను వెలుగునీడ స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మోరే గణేష్ శుక్రవారం మొలంగూర్ గ్రామంలో పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సామాజిక సంఘసంస్కర్త మావునూరి గణేష్,కొమురయ్య,సంపత్ తదితరులు పాల్గొన్నారు.